## పాఠము - 66

# ప్రవక్త (స) తౌహీద్‌ను పరిరక్షించారు షిర్క్ మార్గాలకు కళ్ళెం వేశారు

హజరత్ అబ్దుల్లా బిన్ షిఖియ్యిర్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించిరి: నేను ఒకసారి బనూ ఆమిర్ ప్రతినిధి సంఘముతో పాటు ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం) వద్దకు వెళ్ళి, "మీరు మా సర్దారు" అని పలికితిమి. అప్పుడు ప్రవక్త, "సర్దారు అల్లాహ్ ఒక్కడే" అని పలికిరి. అప్పుడు మరల మేము, "మీరు మాకంటే ఉత్తములు, మాకంటే ఎక్కువ దయగలవారు" అని పలికితిమి. అప్పుడు ప్రవక్త, "ఇటువంటి అర్థత గల పలుకులనే పలకండి. షైతాను మిమ్మల్ని పెడత్రోవ పట్టించగలడు. జాగ్రత్త వహించండి" అని పలికిరి. (అబూ దావూద్)

హజరత్ అనస్ (రజి అల్లాహు అన్హు) ఈ విధముగా ఉల్లేఖించిరి: కొంతమంది ప్రవక్త ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వ సల్లం)ను "ఓ అల్లాహ్ ప్రవక్తా! మాలో అందరికంటే ఉత్తముడా!, అందరికంటే ఉత్తముని కుమారుడా! ఓ సర్దార్, సర్దారు కుమారుడా" అని మేము పిలిచితిమి. ప్రవక్త ఈ విధముగా జవాబు పలికిరి. "ఓ ప్రజలారా! మీరు అర్థమైన మాటలే పలకండి, షైతాను మిమ్ములను పెడత్రోవ పట్టించగలడు. నేను ముహమ్మద్‌ను అల్లాహ్ దాసుడను, అల్లాహ్ ప్రవక్తను. మీరు నన్ను అల్లాహ్ నాకు ప్రసాదించిన నా స్థానము నుండి పెంచకండని నేను మిమ్మల్ని వారించుచున్నాను." (ఉత్తమసనద్‌తో నసాయి పొందుపరచెను.)

## దీనిలో 4 ప్రకరణములు కలవు

1) హద్దు మీరి మాట్లాడువారు హెచ్చరించబడెను.

2) "మీరు మా సర్దార్" అని అంటే చెప్పవలసిన జవాబు తెలుపబడెను.

3) వారు మామూలు మాటలు పలికినప్పటికీ, షైతాను మిమ్మల్ని పెడత్రోవ పట్టించగలడు జాగ్రత్త" అని హెచ్చరించిరి.

4) "అల్లాహ్ నాకు ప్రసాదించిన స్థానము నుండి నన్ను పెంచవద్దు" అని ప్రవక్త పలకటంతో మనము కూడా దానిని స్పష్టంగా అర్థం చేసుకోవలెను.